మల్లన్నసాగర్ ముంపు బాధితులను ఆదుకోవాలి

-సిఎం రేవంత్‌రెడ్డికి సిఐటియు బహిరంగ లేఖ

గజ్వేల్, జూలై 19, ప్రభాతవార్త:

మల్లన్నసాగర్ ముంపుగ్రామాల బాధితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. శనివారం మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన తీగుళ్ల ఐలయ్య ప్యాకేజీ రాకపోవడంతో మనస్తాపానికిగురై, మృతిచెందగా అతనికుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపుగ్రామాల బాధితులకు ప్రభుత్వం ఇస్తామన్న ప్యాకేజీలు సరిగ్గా రాకపోవడంతో రోజురోజుకు ఆవేదనతో అనేకమంది మరణిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ముంపుగ్రామాల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ముంపుగ్రామాల ప్రజలతోకలిసి పోరాటం చేస్తామని బండ్ల స్వామి అన్నారు.

ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి

-గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్

మర్కుక్, జూలై 19, ప్రభాతవార్త:

2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిఎస్సి గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్ డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రం మర్కుక్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 2004 జనవరి 1 నుండి తమ పరిధిలో ఉన్న ఉద్యోగులందరికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలుచేస్తుందని, కానీ నాలుగు సంవత్సరాల క్రితం కేంద్రప్రభుత్వం పరిధిలోని ఉద్యోగులందరికీ పాతపెన్షన్‌విధానాన్ని వర్తింపజేస్తూ, అదేవిధానాన్ని కొనసాగించాలనికోరారు. పాతపెన్షన్‌విధానాన్ని అమలుచేయాలన్న కోర్టుఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని విజ్ఞప్తిచేశారు. 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ వచ్చి నియామకమైన ఉద్యోగులు సుమారుగా 9వేలమంది ఉన్నారని, వారందరికీ పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయడం వల్ల సుమారు 2వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి అందుతాయని, దీంతో రాష్ట్రప్రభుత్వానికి లాభం చేకూరుతుందని తెలిపారు.

నీటి విడుదల కోసం మంత్రి ఉత్తమ్‌కు వినతి

నర్సాపూర్, జూలై 19, ప్రభాతవార్త:

కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి హల్దీ వాగు ద్వారా మాసాయిపేట్, కొల్చారం మండలాలకు అలాగే సింగూర్ రిజర్వాయర్ నుంచి కొల్చారం మండలంలోని సాగు భూములకు తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో నర్సాపూర్‌నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆయా ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేయడం కోసం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆవుల రాజిరెడ్డి తెలిపారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

అట్టహాసంగా ఆత్మకమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

-హాజరై ఆశీర్వదించిన ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

ప్రమాణస్వీకారం చేస్తున్న ఆత్మకమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, చిత్రంలో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

జహీరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:

జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ రామలింగారెడ్డి కమిటీ డైరెక్టర్‌లతో కలిసి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం పట్టణంలోని పివిఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్, నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి హాజరయి ప్రమాణ స్వీకారం చేసిన ఆత్మకమిటీ బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే సంక్షేమ పథకాలు

-రేషన్ కార్డుల పంపిణీలో ఎంపి శెట్కార్


జడ్‌హెచ్‌బి పి-5: లబ్దిదారులకు రేషన్‌కార్డులు అందచేస్తున్న ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్

జహీరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందుకుంటున్నారని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, సెట్విన్‌చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గానికి మంజూరు అయిన రేషన్‌కార్డులను ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ఆధ్వర్యంలో పంపిణీచేశారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ పేదలకు రేషన్‌కార్డులను గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వం, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే మంజూరుచేసిందని గుర్తుచేశారు. పదేళ్లు పేదలసంక్షేమానికి కృషిచేస్తున్న కాంగ్రెస్‌కు రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో మద్దతుపలకాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, మహ్మద్ తన్వీర్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, హనుమంత రావుపాటిల్, రామలింగారెడ్డి, మక్సుద్, కండెం నర్సింలు, ఖాజామియా, అస్మా పాల్గొన్నారు.

గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

-ఎంపి రఘునందన్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

కేంద్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని మెదక్ ఎంపి రఘునందన్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానికసంస్థల కార్యశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలకు ఎలాంటిసమస్య వచ్చినా బిజెపి క్యాడర్ అండగా నిలవాలన్నారు. కార్యకర్తలకు,నాయకులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. సమావేశంలో పార్టీనాయకులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, గంగాడి మనోహర్‌రెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డి, వంగ రామచంద్రారెడ్డి, సురేందర్‌రెడ్డి, చింత సంతోష్, తుంగ కనకయ్య, వెంకటరమణ, కప్పర ప్రసాద్, గుండ్ల జనార్ధన్, రాంరెడ్డి, బాసంగారి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా ప్రాంతాన్ని ఇరిగేషన్ అధికారులు స్వాధీనం

సిర్గాపూర్, జూలై 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో కొందరు అక్రమార్కులు మట్టికట్టలు వేసి కబ్జాకు పాల్పడుతున్నారు. కబ్జాకు గురవుతున్న ప్రాంతాన్ని ఇరిగేషన్ అధికారులు శనివారం సర్వేచేసి కబ్జాకు గురైన ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. కబ్జా చేసిన మట్టికట్టలను అధికారులు జెసిబి సహాయంతో తొలగించినట్లు డిఈఈ పవన్‌కుమార్, ఎఈఈ మల్లేష్ శ్రీవర్ధన్‌రెడ్డి పేర్కొనడం జరిగింది.

కబ్జాకుగురైన ప్రాంతాన్ని స్వాదీనంచేసుకుంటున్న అధికారులు

రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు అన్నీ అందాల్సిందే

-జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ఫార్మసీరిజిస్ట్రీ పూర్తిచేసి జిల్లారైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే అన్నిసౌలభ్యాలు అందించేందుకు ఒక ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లాకలెక్టర్ హైమావతి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లాలోని ఆయిల్‌ఫెడ్, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పాంసాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్ష్యాన్ని విధిగా పూర్తిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్లి ఆయిల్‌పాం వలన కలిగే లాభాలు తెలిపి ప్రేరణ కల్పించాలన్నారు. గ్రామాల్లో ఆయిల్‌పాం సాగుపై పెద్దయెత్తున ప్రచారం చేయాలన్నారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న,సన్నకారు రైతులను సైతం ఆయిల్‌పాం వైపు మళ్లించాలన్నారు. ప్రోగ్రెస్ తక్కువ ఉన్న క్లస్టర్‌లలో ఈ సీజన్‌పంట పూరైన తర్వాత రైతులను గుర్తించాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని వందశాతం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షాసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్, జిల్లావ్యవసాయాధికారి స్వరూపరాణి, ఉద్యానవనశాఖాధికారి సువర్ణ, ఆయిల్‌పాం ఫ్యాక్టరీమేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిజం వృత్తి కాదు, ఒక సామాజిక బాధ్యత...

జర్నలిస్టుల పునఃశ్చరణ శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ కె.హైమావతి పాల్గొన్నారు. జర్నలిజం వృత్తికాదు, అది ఒకసామాజికబాధ్యత అని కలెక్టర్ హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లాకేంద్రంలోని విపంచి కళావేదికలో రెండోరోజు శనివారం నిర్వహించిన జర్నలిస్టుల పునఃశ్చరణ శిక్షణ తరగతుల ముగింపుకార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధి లాంటి వారు జర్నలిస్టులని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, అభివృద్ధి,సంక్షేమపథకాలు అర్హులందరికీ అందేలా కృషిచేస్తానని తెలిపారు. మీడియాపక్షాన తమవంతు సహకారం అందించాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునికయుగంలో జర్నలిజంలో చారిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. వాస్తవాలు, ప్రజాప్రయోజనం జరిగితేతప్ప డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తోపాటు రాజ్యాంగసభ్యులు ఏమి ఆశించారో అదేభావనతో జర్నలిస్టులు పనిచేయాలన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయన్నారు. సాంకేతికతను సమగ్రంగాతెలుసుకుంటే వార్తలసేకరణ సులభం అవుతుందన్నారు. పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలన్నారు. తెలుగువార్తలను సులువైనభాషలో రాయాలన్నారు. ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు సుధాకర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ అర్య, జిల్లా టియుడబ్ల్యుజె అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి తదితరులుమాట్లాడారు. శిక్షణపూర్తిచేసుకున్న జర్నలిస్టులకు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-వర్షాలవల్ల ఇబ్బందులుంటే అధికారులకు తెలియజేయాలి
-కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి
-రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని వినతిచేస్తున్న గ్రంథాలయచైర్మన్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్, జూలై 19, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తిచేశారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో హుస్నాబాద్‌మండలం, పట్టణానికిచెందిన కళ్యాణలక్ష్మీలబ్దిదారులు 25మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌తోపాటు హుస్నాబాద్ నియోజకవర్గంలో వర్షాలవల్ల లోతట్టుప్రాంతాలలో ఎక్కడ ఇబ్బందులున్నా, ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు సూచించాలని వివరించారు. హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిహెచ్ఎంసి కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్ అధికారులను అప్రమత్తంచేస్తూ వారితో మాట్లాడి ఎక్కడకూడా నీరు నిల్వలేకుండా తొలగిస్తున్నారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. నూతనంగా పెళ్లిళ్లుచేసుకున్నవారు అన్ని ఆధారాలతో సంబంధిత అధికారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు దరఖాస్తుచేసుకోవాలని ప్రతి ఒక్కరికీ చెక్కులు మంజూరయే విధంగా చూసుకుంటామన్నారు.

నక్షత్ర దీక్ష పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి...

పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కొత్తకొండ వీరభద్రస్వామివారి నక్షత్రదీక్ష పోస్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. శ్రావణ మాసంలో ప్రారంభమయ్యే స్వామివారి దీక్షకు ఉత్తర తెలంగాణలో భద్రకాళీసమేతంగా ఏర్పడిన కాకతీయులకాలంలో నిర్మించిన దేవాలయాలలో ప్రభుత్వం తరపునవచ్చే భక్తులకు అన్నిసౌకర్యాలు పూర్తిచేసినట్లు తెలిపారు.

కరెన్సీపై అంబేద్కర్‌చిత్రపటాన్ని ముద్రించాలి...

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్, జూలై 19, ప్రభాతవార్త:

భారతదేశ కరెన్సీపై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ప్రముఖ ఉద్యమకారుడు జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రణకమిటీ ఏర్పాటుచేసిన సమితి ద్వారా చేపట్టినరథయాత్ర శనివారం హుస్నాబాద్‌కు చేరుకుంది. ముందుగా వారు స్థానిక ఎమ్మెల్యే,మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వారు చేపట్టిన కార్యక్రమాన్ని వివరించారు. కరెన్సీ మీద అంబేద్కర్ ఫోటో ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రితో ప్రధానమంత్రిమోడీకి లేఖ రాయించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఇంచార్జ్ ముక్కర సంపత్, న్యాయవాది చిత్తారి రవిందర్, నాయకులు మర్రి వెంకటస్వామి, కోమటి సత్యనారాయణ, కొడముంజ మహేందర్, వెన్న రాజు తోపాటు తదితరులు ఉన్నారు.

బియ్యాన్ని నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్
-రైస్ మిల్లర్లు సహకరించాలి
-అధికారులను ఆదేశించిన కలెక్టర్

నర్సాపూర్, జూలై 19, ప్రభాతవార్త:

సిఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత సమయంలో డెలివరీ చేసేలా అధికారులు చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్‌పట్టణంలోని సాయికృష్ణ రైస్‌మిల్‌ను జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి ఎండి అబ్దుల్ నిసార్‌తో కలిసి 2023,24 సంవత్సరానికి సంబంధించిన సిఎంఆర్ పెండింగ్ బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ, 2023,24 రబీకి సంబంధించిన జిల్లాలోని 67మిల్లులకు 2,52,013మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని తెలిపారు. అందుకు మిల్లర్లు 1.70,791మెట్రిక్‌టన్నుల బియ్యానికిగాను 1,64,826మెట్రిక్‌టన్నుల బియ్యం మిల్లింగ్‌చేసి డెలివరీచేయడం జరిగిందన్నారు. ఈ మేరకు మిగతా 5,965మెట్రిక్‌టన్నుల బియ్యం రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అందించవలసి ఉందని, వెంటనే సిఎంఆర్ మిగులుబియ్యాన్ని ఈనెల 27లోగా ప్రభుత్వానికి అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇచ్చిన సమయంలోపు బియ్యం అందించేలా రైస్‌మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ అధికారులకు రైస్‌మిల్లర్లకు సూచించారు. ఆయనవెంట సివిల్‌సప్లై అధికారులు, సిబ్బందితోపాటు పిఎసిఎస్ చైర్మన్ మాచునూరి రాజుయాదవ్, సురేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంమూర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్‌కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ బంక చందుతోపాటు తదితరులు ఉన్నారు.

సిఎంఆర్ పెండింగ్ రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

అక్రమంగా నిల్వచేసిన ఇసుకడంప్ సీజ్

-కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్న ఎస్ఐ అభిలాష్

ఇసుకడంప్‌ను సీజ్‌చేసిన అధికారులు

కోహెడ, జూలై 19, ప్రభాతవార్త:

మండలంలోని శంకర్‌నగర్ గ్రామశివారులో శనివారం అక్రమంగా డంప్ చేసిన 70టన్నుల ఇసుకను టాస్క్‌ఫోర్స్ అధికారులు ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. పూర్తివివరాలు.. శంకర్‌నాగర్ శివారులోని ఎస్ఎస్‌బి బ్రిక్స్ యజమాని గజె సత్యనారాయణ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను డంప్‌చేశాడని నమ్మదగిన సమాచారం మేరకు వచ్చి ఈ డంప్‌ను సీజ్ చేసినట్లు వివరించారు. ఈవిషయంలో కోహెడ ఎస్ఐ అభిలాష్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ఇసుక, రేషన్‌బియ్యం, జూదం ఆడడం, గంజాయి విక్రయించడం, మట్టి అక్రమ రవాణా ఎవరుచేసినా, చేసినట్లు తెలిసినా 8712667445, 8712667447, 8712667446 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

-ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్

వన్యప్రాణులను వేటాడిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, ఫారెస్ట్ అధికారులు తదితరులు

నర్సాపూర్, జూలై 19, ప్రభాతవార్త:

ఎవరైనా అడవిలో వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈమేరకు వన్యప్రాణులను వేటాడిన ఇద్దరువ్యక్తులపై కేసు నమోదుచేశామని నర్సాపూర్ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ అరవింద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌడిపల్లిమండలం వెంకట్రావుపేటగ్రామ సమీప అడవి ప్రాంతంలో వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రమేష్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రామ్‌లు తమ సమీపంలోనున్న అడవిలోని వన్యప్రాణులను వేటాడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వీరిని నర్సాపూర్ న్యాయస్థానంలో జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈవేటగాళ్లపై కేసు నమోదు చేశామని వీరికి చట్టపరంగా శిక్ష విధించబడునని నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తెలిపారు. నేరస్థులను వలపన్ని అదుపులోకి తీసుకున్న వెంకట్రావుపేట సెక్షన్ అధికారి కరీముద్దీన్, బీట్ అధికారి మోనికలను ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ అరవింద్ అభినందించారు. ఈసమయంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరామ్‌సింగ్, సాయిరాం, ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజమణి, ఫారెస్ట్ శిక్షణాధికారి శ్రీధర్, బీట్ అధికారులు గోపాల్, వెంకటేష్, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేకదృష్టి సారించాలి

-సిపి డాక్టర్ అనురాధ

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకదృష్టి సారించాలని సిపి డాక్టర్ అనురాధ పోలీసు అధికారులను ఆదేశించారు. సిపి కార్యాలయంలో శనివారం రాబోవు స్థానికసంస్థల ఎన్నికలసందర్భంగా పోలీసు అధికారులకు ఎన్నికలవిధులు,విధానాలు, బందోబస్తు క్రిటికల్,నార్మల్ పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. విధినిర్వహణలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలన్నారు. పోలీసుస్టేషన్‌లపరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతివాహనాన్ని క్షుణంగా పరిశీలించాలన్నారు. గత ఎన్నికలలో గొడవలుజరిగిన గ్రామాలలో ప్రత్యేకనిఘా పెట్టాలన్నారు. గొడవలుసృష్టించేవారిపై ప్రత్యేకనిఘా ఉంచాలన్నారు. సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లపై ప్రత్యేకనిఘా పెట్టాలన్నారు. పెండింగ్‌లోని కేసులను త్వరగా చేధించాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ మహిళలకు సంబంధించిన కేసులలో 60రోజులలో కేసులపరిశోధన పూర్తిచేసి ఛార్జిషీట్‌వేయాలని ఆదేశించారు. పోక్సో,మహిళలకు సంబంధించిన కేసులలో నిందితులకు శిక్షలుపడేలా పరిశోధన ఉండాలన్నారు. కేసుల పరిశోధనలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో పోలీసు అధికారులు సుభాష్‌చంద్రబోస్, రవీందర్‌రెడ్డి, నరసింహులు, సదానందం, రవీందర్, సుమంత్‌కుమార్, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

గంజాయి, నార్కో డ్రగ్స్ ఎన్‌డిపిఎస్, ఎసిటిపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన...

అంతకుముందు సిపికార్యాలయంలో గంజాయి,నార్కోడ్రగ్స్ ఎన్‌డిపిఎస్,ఎసిటిపై పోలీసు అధికారులకు,సిబ్బందికి పరిశోధన ఎలాచేయాలనే అంశంపై అవగాహనకార్యక్రమం నిర్వహించి, సిపి డాక్టర్ అనురాధ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సంగారెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రిన్సిపల్ జిల్లా సెషన్ న్యాయమూర్తి శైలజ, జాయింట్‌డైరెక్టర్ తుమ్మ రాజేశ్వరరావు, అడిషనల్ పిపి గ్రేడ్‌వన్ ఫస్ట్ ఎడిజె జీవన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిల్లా సెషన్‌కోర్టు సిద్దిపేట, జిల్లాలోని వివిధ కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ టీచర్లను నియమించాలి

కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డితో మాట్లాడుతున్న టీచర్లు

జీడిమెట్ల, జూలై 19, ప్రభాతవార్త

సుభాష్ నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ స్టాఫ్ కొరత ఉన్నందున ప్రైవేట్‌గా టీచర్లను ఏర్పాటు చేయమని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని శనివారం కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి నగర్ స్కూల్ స్టాఫ్, రామ్ రెడ్డి నగర్ కాలనీ అసోసియేషన్ మెంబర్స్‌లు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఆహ్వానం

ఎమ్మెల్యే రాజాసింగ్ కు ఆహ్వాన పత్రికను అందిస్తున్న దేవాలయ చైర్మన్ గంజి రఘునాథ్.

మెహిదీపట్నం, జులై 19, ప్రభాతవార్త :

కార్వాన్ కేసరి నగర్ లోని శ్రీ చల్లని మైసమ్మ బోనాల ఉత్సవాలకు రావాలంటూ దేవాలయ చైర్మన్ గంజి రఘునాథ్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గంజి రఘునాథ్ మాట్లాడుతూ.. ఆషాడ మాస బోనాల ఉత్సవాలు కార్వాన్ నియోజకవర్గంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయని తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రోజున ఫలహార బండి ఊరేగింపు, తొట్టెల నిమజ్జనం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆహ్వానించిన వారిలో నర్సింగ్ రావు, నల్వాడ మహేష్, నల్వాడ సుచిత్, పుట్ట విగ్నేష్‌లు ఉన్నారు.

అల్వాల్‌లో బోనాలు సందడి

పోచమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్, జూలై 19 ప్రభాతవార్త: అల్వాల్‌లో బోనాలు సందడి నెలకుని ఉంది. వాడ వాడలా అమ్మవారి ఆలయాలు వద్ద పండుగ శోభ విరాజిల్లింది. శనివారం నుంచి మూడు రోజులు పాటు జరిగే ఉత్సవానికి అంకురార్పణ జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయనాలను సందర్శించడం జరిగింది. ఓల్డ్‌అల్వాల్ నల్లపోచమ్మ ఆమ్మవారిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలులో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు లక్ష్మీకాంత్ రెడ్డి, నిమ్మ ఆశోక్ రెడ్డి, సూర్యకిరణ్, దేవేందర్, ఉదయ్, ప్రవీణ్, సివై రాజు ఇతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్

సంజయ్‌గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్, అజారుద్దీన్, ఎంపి.అనిల్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:

కాంగ్రెస్ మాజీ కార్పొరేట్ సంజయ్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ మహ్మద్ అజారుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని తెలంగాణ కాంగ్రెస్ పొలిటకల్ ఎఫైర్స్ కమిటీ మెంబర్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. యూసుఫ్‌గూడ మాజీ కార్పొరేటర్, బీజేపీ నేతగా సంజయ్ గౌడ్ రాక కాంగ్రెస్‌కు కలిసివస్తుందన్నారు. నియోజక వర్గంలో కీలక నేతలు మాకు టచ్‌లో ఉన్నారని త్వరలోనే వారంతా కాంగ్రెస్‌లో చేరతారని ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. నియోజక వర్గంలో చాలా మంది తనకు ఫోన్లు చేస్తున్నారని త్వరోలనే బస్తీలు, కాలనీల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలు పెట్టి వివిధ పార్టీల నుంచి నేతలను చేర్చుకుంటామని అన్నారు. సంజయ్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే డివిజన్ మొత్తం పాదయాత్ర చేస్తానని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తానని అన్నారు. అఖండ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ మహ్మద్ అసదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢం మహంకాళి బోనాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం

మహంకాళి బోనాలకు కిషన్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న అంబర్‌పేట్ దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త: ఆషాఢమాస బోనాల సందర్భంగా అంబర్పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మహంకాళి బోనాలకు రావల్సిందిగా కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈమేరకు శుక్రవారం అంబర్‌పేట్ దేవస్థాన సేవాసమితి ప్రతినిధి బృందం కిషన్‌రెడ్డిని కలిసి, ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కే.దుర్గాప్రసాద్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, రంగంపల్లి రాజు, గడ్డం శ్రీధర్‌గౌడ్, దొమకొండ కిషోర్, అచిని మహేష్, పల్లి చంద్రశేఖర్, కుంకుమ శ్రీధర్ పాల్గొన్నారు.

మల్కాజిగిరి ఘటనపై బిఆర్ఎస్ బిసి నేతల ఆగ్రహం

- గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యేలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు తలసాని,పద్మారావు, మధుసూదన చారి

మల్కాజిగిరి, జూలై 19 ప్రభాతవార్త: ఆల్వాల్‌లో ఇటీవల బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై బీఆర్ఎస్ బీసీ నేతలు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, చిన్నా యాదవ్, మారియో వెంకన్నలను పరామర్శించేందుకు మల్కాజిగిరికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, పద్మారావు గౌడ్, గంగుల కమలాకర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు గాయపడిన కార్యకర్తలకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,..బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన గొప్ప సంప్రదాయం. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పండుగను జరుపుతున్నాం. అందులోనే రాజకీయ కక్షలతో దాడులు చేయడం తగదు అన్నారు. ప్రోటోకాల్ ఒక గౌరవ పరమైన విషయం అని, ప్రోటోకాల్ పాటించలేదని చెప్పి దాడులకు దిగితే ఊరుకోలేమని స్పష్టం చేశారు. మేము ఓడిపోయామని ఇలాగా దాడులు చేస్తే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే. మా కార్యకర్తలపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోం. దానికి తీవ్ర పరిణామాలు ఉంటాయి, అని హెచ్చరించారు. మా కార్యకర్తలపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలు తిరగబడితే తట్టుకోలేరు. ఇది చివరి హెచ్చరిక అని అన్నారు. ఇకపై ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా చూడాలని, పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : ఆశన్న

సమావేశంలో మాట్లాడుతున్న ఆశన్న తదితరులు

హైదరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే సుచి శుభ్రతతో గల నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి ఆశన్న అన్నారు. ఈమేరకు శనివారం నాంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచనల మేరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ వసతి గృహాల వంట మనుషులకు ఆహార పదార్థాల వండించే అంశం, శుభ్రత పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులపై ఉందన్నారు. వంటలు చేసే సమయంలో వంట మనుషులు పలు జాగ్రత్తలు వహించాలని, వంటగదిని, వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. త్రాగునీటి ట్యాంకులను తరచుగా శుభ్రం చేయాలని ముఖ్యంగా నీటితోనే అన్ని ఉత్పన్నమవుతుంటాయని సూచించారు. కాంట్రాక్టర్లు అందించి పరిశీలించాలని, కల్తీని, గడువు తేదీలను గుర్తించాలని సూచించారు. అలాగే వసతి గృహాల్లో సంబంధిత అధికారులు నిరంతరం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై తనిఖీలు చేయాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో వసతి గృహాలకు వచ్చే కూరగాయలు,పండ్లు, గుడ్లు ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి ప్రవీణ్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, టి విజయ్ కుమార్ రిటైర్డ్ డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్, ఖలీల్, ధర్మేందర్ పాల ఫస్ట్ అండ్ ఫుడ్ కంట్రోలర్, వసతి సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, వంట మనుషులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణలతకు మంత్రి పొన్నం ఆర్థిక సహాయం..

స్వర్ణలతకు మంత్రి పొన్నం అందించిన లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న మహంకాళీ ఆలయ ఈ ఓ మనోహర్‌రెడ్డి.

బేగంపేట జులై 19,ప్రభాతవార్త

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో ఆషాడ బోనాల జాతర సందర్భంగా రంగం(భవిష్యవాణి) వినిపించే మాతంగి స్వర్ణలతకు మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మారేడుపల్లిలో నివసించే ఆమెకు గత కొద్ది రోజుల క్రితం మంత్రి డబుల్ బెడ్ రూం ఇంటిని కేటాయించి పట్టాను ఇప్పించారు. ఇటీవల బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా మహాకాళీ ఆలయానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్వర్ణలతను గృహ ప్రవేశం చేసావా అమ్మా అంటూ అడిగారు. పక్కనే ఉన్న ఈ ఓ మనోహర్ రెడ్డి ఆ ఇంటికి డోర్లు విరిగిపోయి ఉన్నాయి. లోపల ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉందని,ఆమె ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉందంటూ మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి లక్షరూపాయల ఆర్థిక సహాయం పంపించగా ఈ ఓ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా స్వర్ణలతకు అందించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

1800 కులాలు రాజకీయ బానిసత్వంలో మగ్గిపోతున్నాయి : బిసి డిక్లరేషన్

బహుజన డిక్లరేషన్ ప్రకటిస్తున్న నేతలు

సైఫాబాద్, జూలై 19 ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్య వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికి దేశంలో ఉన్న 6 వేల కులాల్లో 1800 కులాలు రాజకీయ బానిసత్వంలోనే మగ్గుతున్నాయని నేషనల్ పొలిటికల్ జస్టీస్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బహుజన డిక్లరేషన్ ప్రకటించింది. ఓబీసిలు, ముస్లింలు, సిక్కులు తదితరులు రాజకీయ బానిసలుగానే కొనసాగుతున్నారని కొత్త రాజ్యాంగం ఏర్పడ్డాక కూడా ఈ రాజకీయ బానిసత్వం పెరిగిందే కాని తగ్గలేదని, బ్రిటిష్ కాలంలో ముస్లింలు, మహిళా సమాజానికి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసిలు, సిక్కులు అందరికి రిజర్వేషన్‌లు ఇవ్వడం జరిగిందని కాని కొత్త రాజ్యాంగంలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా బడుగు బలహీనవర్గాలకు ఇచ్చిన రిజర్వేషన్‌లను తీసివేసి కేవలం ఎస్సీ, ఎస్టీలకు కల్పించిందని ఫ్రంట్ ఆరోపించింది. దీంతో బసిలకు చట్ట సభలలో రిజర్వేషన్‌లు లేకుండా పోయాయని, దీన్ని ప్రతిఘటించడానికి జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే, ఎంపి సీట్ల కోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికే ఢిల్లీలో మొదటి సమావేశం జరిగిందని, నేడు హైదరాబాద్‌లో ఈ బహుజన డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ జస్టిస్ అనే కాన్సెప్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫ్రంట్ పేర్కొంది. ఈ డిక్లరేషన్‌లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, రాజ్యాధికార పార్టీ, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, బహున ద్రవిడియన్ పార్టీ, మన దేశం పార్టీల ముఖ్యులు విజిఆర్ నారగోని, జీవన్‌మల్ల, నూరల్ అమీన్, సుభద్రారెడ్డి, కె.బి.శ్రీధర్, పి.వి.కృష్ణయ్య, అన్వర్‌ఖాన్, జగదీశ్‌యాదవ్, కొల్లూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ జాతీయ సెమినార్‌లకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ సెమినార్‌లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్ జూలై 19 ప్రభాతవార్త: జూలై 23,24 తేదీలలో ఆంధ్రప్రదేశ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన జాతీయ సెమినార్‌లకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం దుర్గా నరేష్, గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున ఛలో ఢిల్లీ సెమినార్ లో వివిధ పార్టీలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్లను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసేపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50 రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రి త్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణ య్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశ యాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కోట విలక్షణ నటనకు కోట లాంటి వారు

చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త: కోట విలక్షణ నటనకు పెట్టని కోట లాంటి వారు అని ప్రముఖులు నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దన మూర్తి అధ్యక్షతన ఇటీవల మృతి చెందిన విఖ్యాత నటుడు కోట శ్రీనివాసరావు కు నివాళి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ కోట సినిమాలో సహజంగా ఆ పాత్ర స్వభావంలోకి ఇమిడి పోయే లక్షణం కల ప్రతిభాశాలి అన్నారు. ఆయన తోటి కళా కారుల పట్ల సహృదయత కల వారు అని వివరించారు. చిత్ర పరిశ్రమలో దర్శకుడు దాసరి నారాయణరావు గతం లో ఆయన ధైర్యం ఇచ్చేవారని, అలాగే కోట నటనకు దూరమైనా ఆయన ను చూసి నేర్చుకునే అవకాశం పోయిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ నటుడు సుబ్బరాయశర్మ మాట్లాడుతూ తాను ఎదిగి వచ్చిన నాటక రంగాన్ని విస్మరించనీ గొప్ప మనస్సు వున్న నటుడు కోట అన్నారు. ఆయనలో సృజనాత్మక నటన మహా నటులు అమితాబ్ బచ్చన్, రాజ కుమార్ వంటి వారి ప్రశంసలు పొందాడన్నారు. రంగస్థల సినీ ప్రముఖ నటుడు నిట్టల శ్రీరామ మూర్తి మాట్లాడుతూ సినీ నటుడుగా ఎదిగినా కోట కు రంగస్థలం అంటే ప్రాణం అని ఆయన నటులు పట్ల చూపే అభిమానం మరువలేనిదని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ కోట పేరిట ప్రతి సంవత్సరం నాటక సంఘాల వారు వారం పాటు నాటక ప్రదర్శన చేస్తే గాన సభ లోని ఏదో ఆడిటోరియం ఉచితం గా ఇస్తామని ప్రకటించారు. రచయిత దర్శకుడు హనుమంత రావు, నటుడు మాణిక్ నిర్మాతలు రామ సత్యనారాయణ,వీర శంకర్, నాటక కళాకారులు రాధా కృష్ణ తదితరులు తమ నివాళులు అర్పించారు.

ప్రజాప్రభుత్వం విద్య వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యం : చిన్నారెడ్డి

వైద్యరత్న పురస్కార(గ్రహీతలైన డాక్టర్లతో చిన్నారెడ్డి, దైవజ్ఞశర్మ, మల్లికార్జున్, రాఘవ, సతీష్‌కుమార్, ఈశ్వర్, రఘు తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 19 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ విద్య వైద్యరంగాల్లో ఎన్నో గొప్పమార్పులు తీసుకొచ్చి అందరికీ అందుబాటులో ఉండే కార్యాచరణ చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. మనకి ప్రాణంపోసేది దేవుడైతే దాన్ని కాపాడేవాడు వైద్యుడేనన్నారు. వైద్యుడి సేవలను ఎన్నటికీ మరచిపోలేమని చెప్పారు. ప్రభుత్వం వైద్యరంగానికి అధికప్రాధాన్యతతో ఎక్కువ మొత్తంలో ఖర్చుపెడుతున్నట్లు గుర్తుచేశారు. సమాజంలోని మంచిని, మంచివ్యక్తులను ప్రోత్సహించి ఉత్తేజపరుస్తున్న మథర్ ఫౌండేషన్... మల్లికార్జునరావు సేవలను ప్రశంసించారు. దైవజ్ఞశర్మ అధ్యక్షోపన్యాసంలో దానమిచ్చింది తనది దాచుకొన్నది పరులదని, మట్టిమీద మనంపడితే జననం, మట్టి మనమీదపడితే మరణమని, అందుకే విద్య, సంపద ఏదైనా మనకున్నదానిలో దానంచేస్తే కలకాలం నిలిచివుంటుందని, దాచుకొన్నది పరులపాలైపోతుందని, బతికున్నప్పుడే దానం, మంచిపనులు చేయాలని సూచించారు. మథర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి విశిష్ట అతిథులు మన్నె సతీష్‌కుమార్, సిహెచ్.రఘు రామారావు, కె.ఈశ్వర్‌చారి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు, కార్యనిర్వహణ కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, సాయికుమార్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి అనంతరం వైద్యవృత్తిలో ప్రజలకు విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖ డాక్టర్లను ఘనంగా సత్కరించి వైద్యరత్న పురస్కారాలు అందజేసి శుభాభినందనలు తెలిపి వైద్యవృత్తిలో మరింత రాణించి విశేషసేవలందించాలని కోరారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందనను తెలిపారు.

నేడే శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మవారి ఆషాడ బోనాల జాతర

శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయం.

బేగంపేట జులై 19,ప్రభాతవార్త

కట్టమైసమ్మ తల్లీ కాపాడమ్మా అంటూ భక్తులు కొలిచిందే తడువు వారిని కంటికి రెప్పలా కాపాడుతున్న కలువరేటి మైసమ్మ శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆషాడ బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. అమ్మ వారి ఆలయానికి ఆనుకుని ఉన్న నాలా ఉధృతంగా ఉప్పొంగి చుట్టు పక్కల ఉన్న బస్తీలను ముంచెత్తిన సమయంలో ప్రజలంతా పిల్లా పాపలతో బయటకు వచ్చి అమ్మ వారిని నాలా ఉధృతి తగ్గించి తమను కాపాడాలంటూ అమ్మ వారిని మొక్కుకున్నారు. అమ్మవారి మహిమ వల్ల కొద్ది వ్యవధిలోనే నీటి ఉధృతి తగ్గింది. ఆ రోజు నుంచి కలువరేటి మైసమ్మగా స్థానిక ప్రజలు కొల్చుకుంటున్నారు. కాల క్రమంలో కలువరేటి మైసమ్మ శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మిగా అవతరించారు.

న్యాయవ్యవస్థపై ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగి ఉండాలి

-బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ నర్సింహారెడ్డి

ప్రసంగిస్తున్న బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఎ.నర్సింహారెడ్డి

చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త: న్యాయవ్యవస్థపై ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఎ.నర్సింహారెడ్డి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు సదస్సు సందర్భంగా చర్చా కార్యక్రమం జరిగింది. 'న్యాయవ్యవస్థ సవాళ్లు' అన్న అంశంపై జరిగిన కార్యక్రమంలో ఏ నరసింహారెడ్డి మాట్లాడారు. ఇటువంటి ఆలోచనత్మక కార్యక్రమాలను అన్ని న్యాయవ్యవస్థల్లో జరపాలని అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ ఎన్ రాంప్రసాద్ ,ప్రియా యాంగర్ ,ప్రముఖ న్యాయవాదులు కార్పొరేట్ ప్రముఖులు తదితరులు పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను వెల్లడించారు. 'సాంకేతికరణ అంతర్జాతీయ న్యాయవ్యవస్థ సవాళ్లు-మహిళా రక్షణ చట్టపరమైన ఇబ్బందులు' తదితర అంశాల పై చర్చించారు. ఈ మూడు రోజుల విశ్లేషణాత్మక చర్చ కార్యక్రమంలో వక్తలు తమ విలువైన అభిప్రాయాలను వెల్లడించడంతో పాటు లోతైన విశ్లేషణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల మేనేజ్మెంట్ సహకారంతో మరెన్నో కార్యక్రమాలు వివిధ అంశాలలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నెట్‌వర్కింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త: విలువైన జ్ఞానం, నెట్‌వర్కింగ్ అవకాశాలను అందిపుచ్చుకుంటే సాంకేతికపరంగా మరింత అభివృధి చెల్లి అవకాశాలు ఉంటాయని వక్తలు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఎక్స్ ఎక్స్పోజిషన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విలువైన జ్ఞానం నెట్వర్కింగ్ అవకాశాలు అంశాలపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్ లో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ అధ్యక్షుడు ఆర్ఎస్వి బద్రీనాథ్, ఐ ఎ ఎల్ ఎ కార్యదర్శి బలరాజ్ కత్రి, అలీప్ కోశాధికారి, కార్యదర్శి కవిత రాజేష్, ఎఫ్ ఎస్ ఎం ఈ నుండి ఓ. లాస్య, ఎఫ్ ఎస్ ఎన్ ఎ నుండి వినయ్ కుమార్ రెడ్డి, ఎఫ్ ఈ టి ఎస్ ఐ ఏ అధ్యక్ష, కార్యదర్శులు రాజా మహేందర్ రెడ్డి, శంకర్, ఎం ఎస్ ఎం ఈ నుండి దశరథ్, జే ఐ ఏ అధ్యక్షుడు సాయి కిషోర్, జే ఐ ఏ, ఎం సి సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగ రాజు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

గాంధీనగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి కృషి

చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి అన్ని విధాలు

ప్యారవరం వాగును పరిశీలించిన అధికారులు

ప్యారవరంలో పొంగుతున్న వాగును పరిశీలిస్తున్న అధికారులు

ఝరాసంగం, జూలై 19, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ప్యారవరం గ్రామ శివారులోని వాగు భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్నందున శనివారం ధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. వాగు అదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు వాగు దాటకుండా ఉండాలని ఎంపిడిఓ మంజుల సూచించారు. వాగులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలనుపంచాయితీ కార్యదర్శితో తొలిగించామన్నారు. పొంగుతున్న వాగుపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, ఎస్ఐ నరేష్, పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఠాణాను తనిఖీ చేసిన ఎస్‌పి

పోలీసు ఠాణాను తనిఖీచేస్తున్న ఎస్‌పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్, జూలై 19, ప్రభాతవార్త:
సంగారెడ్డిలోని పట్టణ పోలీసుఠాణాను శనివారం జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ తనిఖీ చేశారు. ఠాణాకు చేరుకున్న ఎస్‌పి ఠాణా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు స్టేషన్ పరిసరాలను, పరిశుభ్రత,సిబ్బంది బ్యారక్‌లను పరిశీలించారు. సిబ్బందికి అందచేసిన కిట్లను ఎస్‌పి పరిశీలించారు. ఠాణా ఆవరణలోని పట్టుబడ్డ వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి పరితోష్ పంకజ్ మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు అందుకోవాలని సిబ్బందికిసూచించారు. అందుబాటులోకితీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్-20, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్‌ఆర్ఎంఎస, ఈ-సాక్ష్య, టెక్‌డాటం, ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఇఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,బాడి ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించి నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్‌పి సత్యయ్యగౌడ్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ విజయ్‌కృష్ణ, డిపిఆర్‌బి ఇన్స్‌పెక్టర రమేష్, సిసి విజయ్ పవార్‌లు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

రేషన్‌కార్డుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్

పాపన్నపేట, జూలై 19, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం మండల పరిధి అర్కెల గ్రామంలో ఇటీవల మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.33కొత్త రేషన్ కార్డులు, 102 కార్డులలో కొత్తగా నమోదైన కుటుంబ సభ్యుల రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు క్రమంగా నెరవేరుస్తున్నాని చెప్పారు.నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.గత పాలకులు అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్‌నాయక్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, తదితరులున్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

వన మహోత్సవంలో మొక్కలు నాటుతున్న జిల్లా అధికారులు

కొండపాక, జూలై 19, ప్రభాతవార్త:
వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం దుద్దెడ శివారులోని కలెక్టరేట్‌లో ప్లాంటేషన్‌లో భాగంగా కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ (లోకల్ బాడి), అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), డిపిఒ దేవకి దేవి, డిఆర్‌డిఒ జయదేవ్ అర్య, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ప్లాంటేషన్ మేనేజర్, ఎపిఒ, టిఎ, ఎఫ్ఎ కిషయ్య, పంచాయతి కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.

మండలంలో బిజెపి కార్యకర్తలు పార్టీ మారడం లేదు

-మండల బిజెపి అధ్యక్షులు శేఖర్‌గౌడ్

చిన్నకోడూరు, జూలై 19, ప్రభాతవార్త:
మండలంలో బిజెపి పార్టీ కార్యకర్తలు పార్టీలు మారుతున్నట్లు కొందరూ పనిగట్టుకొనినప్రకటనలుచేస్తున్నారని సరైనసమయంలో గుణపాఠం తప్పదని మండల బిజెపిఅధ్యక్షులు సూరగోని శేఖర్‌గౌడ్ అన్నారు. చిన్నకోడూరులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిజెపి కార్యకర్తలు సిద్దాంతాన్ని నమ్ముకొని పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన నమ్ముకున్న సిద్దాంతం కోసం పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీనాయకులు మడిపల్లి బాపయ్య, అక్కి సంతోష్, మహేందర్‌రెడ్డి, రాజేష్, రాజిరెడ్డి, విష్ణు,సంజీవ్, నిఖిల్ పాల్గొన్నారు.

ఘనంగా కట్టమైసమ్మ బోనాల సంబరాలు

చిన్నకోడూరు, జూలై 19, ప్రభాతవార్త:
చిన్నకోడూరు మండల కేంద్రంలోని పెద్దచెరువు కట్టమైసమ్మ విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా శనివారం కట్టమైసమ్మ బోనాల డప్పు చప్పుళ్లు, శివసత్తుల శిగాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో లైట్‌మోటార్ వెహికిల్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, మండల అసోషియేషన్ అధ్యక్షులు కుండె తిరుపతి, అసోసియేషన సభ్యులు కన్నారెడ్డి, సరేందర్‌రెడ్డి, కర్ణకర్, ప్రణీత్‌రెడ్డి, బంక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్‌రెడ్డి

-రేవంత్‌రెడ్డిని మోడి కాపాడుతున్నారు
-ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూలై 19, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రధాని నరేంద్రమోడీ ఓటుకు నోటు కేసులో విచారణ ఎదుర్కోకుండా ఆపుతున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కెసిఆర్, కెటిఆర్,హరీష్‌రావులపై నిందలుమోపడంతప్ప అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ప్రజాపాలనపై దృష్టి పెట్టింది లేదన్నారు. ఒక దిక్కు రైతుల పంటలు ఎండిపోతున్నా మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులకు నీరు ఇవ్వక పోవడం సిగ్గుచేటన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ప్రధానినరేంద్రమోడితో కుమ్మక్కై రాష్ట్రంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రఘునందన్‌రావు, బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలతో రాజీ కుదుర్చుకొని కుర్చీని కాపాడుకుంటున్నారన్నారు. ఓటుకునోటుకేసులో రేవంత్ రెడ్డిని కాపాడుతుంది ప్రధాని నరేంద్రమోడి అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉండడం రాహుల్‌గాంధీకి ఇష్టంలేదని, బిజెపితో కుమ్మక్కైనట్లు అందరికి తెలుసన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు పాలన ఎలా ఉందో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన ఎలా ఉందో ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు. రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డి కుర్చీ తీసివేస్తే రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్‌షిండే లాగా తయారవుతారని అన్నారు. కెసిఆర్ నోరువిప్పితే రేవంత్‌రెడ్డి అడ్రస్ గల్లంతు అవుతుందని, కెసిఆర్ తలుచుకుంటే కాంగ్రెస్‌ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్, ఇడి, సిబిఐ అంటూ ప్రతిపక్ష నాయకులపై ఉసిగొలపడం తప్ప ప్రజల గురించి పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చాలని, ప్రతిపక్ష నాయకులకు బదనాం చేసే పని పెట్టుకున్నట్లు విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు అమలుచేసి రాష్ట్రప్రజలకు అందించాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఎంపిటిసిల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జుబేర్‌పాషా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యువజన విభాగం అధ్యక్షుడు స్వామిచారి, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, నూనె కుమార్‌యాదవ్, మాజీ జెడ్‌పిటిసిలు పంగ మల్లేశం, బొల్లారం ఎల్లయ్య, యెంబరి రాంచంద్రం, అర్జున్‌గౌడ్, మాజీ ఎంపిపిలు లతా రమేష్‌గౌడ్, పురం రవి, బాలేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు మర్కంటి కనకయ్య, ఉపేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, కృష్ణాగౌడ్, గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తలకొక్కుల దుర్గాప్రసాద్, ఉమర్, అహ్మద్, గులామ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సింగూర్ నుంచి ఘనాపూర్‌కు నీటిని విడుదల చేయాలి

విలేకర్లతో మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షుడు హరీష్

కొల్చారం, జూలై 19, ప్రభాతవార్త:
సింగూర్ నుంచి ఘనాపూర్‌కు నీటిని విడుదల చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు ఘనపురం హరీష్ డిమాండ్‌చేశారు. శనివారం కొల్చారంలో ఏర్పాటుచేసిన విలేకర్లసమావేశంలో ఆయనమాట్లాడారు. మండలపరిధిలోని చిన్నఘనపూర్ ఆయకట్టుపరిహాకగ్రామాలైన ఎనగండ్ల,పైతర,కోనాపూర్, తుక్కాపూర్,చిన్నఘనాపూర్,సంగయ్యపేట,కిష్టాపూర్,రాంపూర్‌కు సంబంధించిన రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈపరివాహకగ్రామరైతులకు ఇప్పటివరకు కనీసం 0.5 టీఎంసీ నీరును సింగూర్ ప్రాజెక్ట్ నుండి చిన్న ఘనాపూర్ ఆయకట్టుకు విడుదలచేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే రైతులకు రుణమాఫీనిచేయకుండా ప్రభుత్వం రైతులను మోసంచేసిందన్నారు. కౌలురైతులకు ఇప్పటివరకు ఎటువంటిభరోసా అందజేయలేదని, రైతుభరోసా కూడా సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తానని హామి మరిచిపోయారన్నారు. రెండువిడతలను ఎగ్గొట్టి రైతులను దగాచేశారన్నారు. ప్రభుత్వం సింగూరునుంచి ఘన్పూర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయకపోతే పరివాహక చుట్టుపక్కన గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపిపార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందాపూర్‌లో కేంద్ర బృందం పర్యటన

ఎఎల్‌డి పి-2: అధికారులతో మాట్లాడుతున్న కేంద్రబృందం సభ్యులు

అల్లాదుర్గం, జూలై 19, ప్రభాతవార్త:
స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వేలో భాగంగా శనివారం కేంద్ర బృంధం సభ్యులు సుమలత ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మందాపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో స్వచ్ఛత స్థాయిని అంచనా వేసేందుకు పరిమాణాత్మక, గుణాత్మక అనే పరిశుద్ధ ప్రమాణాల ఆధారంగా సర్వే చేశామన్నారు. తుడి,పొడి చెత్త సేకరణ, మంచినీటి సరఫరా, వీధి దీపాలను సభ్యులు పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రాను, పాఠశాల పరిసరాలను, ఆరోగ్య కేంద్రం, మురుగు కాల్వలు, షెడ్లను సందర్శించి బాధ్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, లింగప్ప, ఎపిఓ సుధాకర్, కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

-ఊడెం శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్, జూలై 19, ప్రభాతవార్త:
అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు, విఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారి స్థలాలను పరిశీలన చేయడానికి మున్సిపల్ అధికారులురాగా వారితోపాటు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఇళ్లు మంజూరుచేయించడం జరుగుతుందన్నారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాం రాం

-బిజెపిలో చేరిన నాయకులు,కార్యకర్తలు

కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపి రఘునందన్‌రావు

కొండపాక, జూలై 19, ప్రభాతవార్త:
కుకునూర్‌పల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 200 మంది కార్యకర్తలు ఆయా పార్టీలకు రాం రాం చెప్పి శనివారం జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు సమక్షంలో శనివారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మెదక్ ఎంపి రఘునందన్‌రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కుకునూర్‌పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగరాజులతో పాటు పలువురు కార్యకర్తలు రాజీనామాలు చేసి బిజెపిలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, కిషోర్ పంతులు, మేరా బిక్షపతి, దొంతి సత్తయ్య, హరీష్‌పంతులు, రెడ్డమైన లింగం, కోరి సంతోష్‌కుమార్, బోయిన కనకయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.

గిరిజన టీచర్‌పై దాడిచేసినవారిని అరెస్టుచేయండి

-జిల్లా ఎస్‌పికి దళిత,గిరిజన ప్రజాసంఘాల నాయకుల విన్నపం

హవేళిఘనపూర్, జూలై 19, ప్రభాతవార్త:
హవెలి ఘనపూర్ మండలం బూర్గు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గిరిజన టిచర్ నరెందర్‌నాయక్‌పై దాడిచేసిన బిజెవైయం దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేయాలని దళిత, గిరిజన ప్రజాసంఘాల జెఎసి నాయకులు జిల్లా ఎస్.పికి విన్నవించారు.శనివారంనాడు ఎస్.పి కార్యాలయంలో ఎస్ పికి ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. అధెవిధంగా శివ్వంపేట మండలం బిజిలిపూర్ దళితులపై దాడిచేసిన నిందితులను సైతం అరెస్టుచేయాలని విన్నవించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, లంబాడి హక్కుల పొరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్‌నాయక్,రాష్ట్ర నాయకులు ప్రకాశ్ రాథోడ్,జిల్లా అధ్యక్షుడు గొపాల్‌నాయక్,సీనియర్ దళిత నాయకులు రామస్వామి, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, కార్యదర్శి దయా సాగర్, హైకోర్టు న్యాయవాది దివాకర్, యంఆర్ పిఎస్ జిల్లా నాయకులు సామెల్,బిజిలిపూర్ బాధితుడు నవిన్ తదితరులు పాల్గొన్నారు.

దామరచెరువు గండి పూడ్చిన అధికారులు

దామరచెరువుకు పడిన గండిని పూడుస్తున్న ఇరిగేషన్ అధికారులు

చిన్నశంకరంపేట, జూలై 19, ప్రభాతవార్త:
మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలోని దామర చెరువు కట్టుకాలువకు గండి పడింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం కురిస్తే కాలువద్వారా నిరు చెరువులోకి చేరుతుంది. రైతులకు ఆదారం ఈ చేరువే. వర్షాలు ఎక్కువ కురిస్తే పంట పొలాలు మునిగిపోతాయని రైతులు ఆందోళన చెందారు. శనివారం నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ వాసుదేవరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌తో కలిసి గ్రామంలోని చెరువు వద్దకు చేరుకొని కట్టుకాలువను పరిశీలించారు. స్వంత నిధులతో జెసిబిని సహాయంతో కాలువ గండిని పూడ్డి వేయించారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

వర్గల్, జూలై 19, ప్రభాతవార్త:
మనస్థాపంతో ఒక వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వర్గల్ మండలం నెంటూర్ గ్రామపంచాయతీ పరిధి మాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బేగంపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాలపల్లి గ్రామానికి చెందిన ముల్క సతీష్(45) వివాహం జరిగి చాలా సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు పుట్టకపోవడంతో మనస్థాపానికి గురై శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట యువకుని ఆత్మహత్యాయత్నం

గజ్వేల్, జూలై 19, ప్రభాతవార్త:
గజ్వేల్ పట్టణానికి చెందిన చిక్కుడు ప్రేమ్‌కుమార్ తన తల్లి రాజమణికి గత సంవత్సరం క్రితం ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఆసుపత్రిలో చూపించగా అది క్యాన్సర్ వ్యాధి అని తేలడంతో చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఎంఎన్‌జి ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రికి పలుమార్లు వెళ్లగా చాలా రోజుల తర్వాత తన తల్లి రాజమణికి ఆపరేషన్ చేశారని, ఆపరేషన్ జరిగిన తర్వాత అంతా బాగుంటుందేమో అనే లోపు క్యాన్సర్ కణాలు శరీరమంతా పాకడంతో ఇంకా వేరే చికిత్స చేయాలని, లేదంటే ప్రాణాలకే ప్రమాదమని డాక్టర్లు తెలుపడంతో దిక్కుతోచని పరిస్థితిలో శనివారం ఉదయం 10 గంటలకు గజ్వేల్ పోలీస్‌స్టేషన్ ఎదుటకు వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. ఇది గమనించిన పోలీసులు హుటాహుటిన పక్కనే ఉన్న ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతని గురించి ఆరా తీయగా తన తల్లి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని, ఏదైనా ప్రభుత్వాసుపత్రి కాకుండా కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తే తనతల్లి బ్రతుకుతుందని, అధికారులు, నాయకులు ఎవరైనా పట్టించుకొని తన తల్లికి మెరుగైన వైద్యం అందించేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది, వైద్యులు ఎవరూ పట్టించుకోవడంలేదని, తనతల్లి ఆరోగ్యం రోజురోజుకు క్షీణించడంతో దిక్కుతోచనిపరిస్థితిలో తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లెటర్ రాసి గజ్వేల్ పోలీస్‌స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పోలీసులు అతన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేసి 24 గంటలు గడిస్తే కానీ ఏమీ చెప్పలేమని పేర్కొన్నారు.

చౌటకూరులో మేకల చోరీ

చౌటకూరు, జూలై 19, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన చౌటకూరులో శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన కొన్యాల గుండయ్యకు చెందిన 4 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దోపిడి చేశారు. రోజు లాగే శుక్రవారం తన మేకలను పొద్దంతా మేపి తనకు చెందిన షెడ్‌లో కట్టేసి గుండయ్య ఇంట్లో నిద్రకు ఉపక్రమించాడు. గుర్తుతెలియని వ్యక్తులు షెడ్‌లోని 60వేల రూపాయల విలువ గల 4 మేకలను దొంగలించుకుపోయారు. ఈ మేరకు పోలీసులకు గుండయ్య ఫిర్యాదు చేయగా శనివారం పోలీసులు షెడ్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

-ఆర్‌డిఓకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:
అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం బిఆర్ఎస్ నాయకులు ఆర్‌డిఓ రాంరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ శనివారం సెట్విన్ కార్యాలయంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు దృవీకరణ పత్రాలు అందించే కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఫోటో వాడకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ఫ్లెక్లిలో ఎమ్మెల్యే ఫోటోను వాడకపోయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవికిరణ్, ఎస్సి సెల్‌ట్టణ అధ్యక్షులు శివన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టునారాయణ, నాయకులు నామ రవికిరణ్, హీరురాథోడ్, జగదీష్, విజయ్,వహీద్, ఆనందం, ఇస్మాయిల్,వెంకట్, నర్సింహారెడ్డి, శంకర్‌పాటిల్, దీపక్ అప్పి, నిజామ్,గణేష్, చంద్రయ్య, వెంకట్ సాగర్, రాథోడ్ భీమ్‌రావు నాయక్, మోహన్, దశరత్, లావన్, సందీప్, మధు,సంతోష్ సాగర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు.

-జూనియర్ సివిల్ జడ్జ్, న్యాయమూర్తి ఏం. హేమలత

కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి హేమలత

నర్సాపూర్, జూలై 19, ప్రభాతవార్త:
విద్యార్థినీ విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం కృషి పట్టుదలతో చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని. అదేవిధంగా కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడవద్దని పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని జూనియర్ సివిల్‌జడ్జ్, చైర్మన్, మండల్ లీగల్‌సర్వీస్‌కమిటీ నర్సాపూర్ న్యాయ మూర్తి ఎం.హేమలత పేర్కొన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయసేవ అధికారసంస్థ సౌజ న్యతో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో గల నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞానసదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి న్యాయమూర్తి ఎం.హేమలత హాజరయ్యారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు న్యాయమూర్తికి ఘనస్వాగతం పలికారు. న్యాయమూర్తితో పాటు కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలునాటారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన యాంటీర్యాగింగ్ కార్యక్రమంలో న్యాయ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

వరదనీటికి శాశ్వత పరిష్కారం ఇంకెప్పుడు..!?

-వరదనీటిలో మునిగిపోయిన దుకాణాలు, బస్టాండ్‌ను పరిశీలించిన బిజెపి నాయకులు

బురదమయమైన కొరియర్ రూంను పరిశీలిస్తున్న నాయకులు

హుస్నాబాద్ రూరల్, జూలై 19, ప్రభాతవార్త:
హుస్నాబాద్‌లో శుక్రవారం రోజున రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని కిరాణా షాపులు, వర్థక, వాణిజ

ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

శ్రీసీతారాముల కళ్యాణం జరిపించిన దృశ్యం

గజ్వేల్ టౌన్, జూలై 19, ప్రభాతవార్త:
గజ్వేల్ పట్టణంలోని భగవాన్ శ్రీసత్యసాయిబాబా ఆలయంలో శనివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు సమస్త భక్త సమావేశ రూపకగ్రామోత్సవము, భగవాన్‌మందిరప్రవేశము, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, దీక్షావస్త్రములు, కలశస్థాపన, అఖండదీపారాధన, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, సుందరకాండ పారాయణము, సూర్యనమస్కారములు, లింగార్చన, వేదపారాయణ, హనుమత్ మహామంత్రానుష్ఠానము, గోపూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవాసంస్థ ప్రతినిధులతోపాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీదుర్గాభవానీమాతను దర్శించుకున్న జయప్రకాష్‌రెడ్డి

సదాశివపేట, జూలై 19, ప్రభాతవార్త:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆషాఢమాసం పురస్కరించుకొని శ్రీదుర్గాభవాని ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతిసంవత్సరం 140కులాల వారిని కలుపుకొని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ప్రతిసంవత్సరం దుర్గాభవాని అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదంపొంది అన్నికులాలవారితో మమేకమై ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. దుర్గాభవాని జాతర కార్యక్రమంలోభాగంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్, తెలంగాణరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్‌రెడ్డితో కలిసి జాతరలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా అనాదికాలం నుండి, పూర్వికుల నుండి మహిమగల అమ్మగా పేరుపొందిన దుర్గాభవానీమాత భక్తుల కోరికలుతీర్చటం, అమ్మను నమ్ముకున్న భక్తులను కాపాడుకోవడం, సుఖ సంతోషాలుగా ఉండేవిధంగా చూడడం సదాశివపేటపట్టణ దుర్గాభవాని మాత ఆలయం ప్రత్యేకత అని కొనియాడారు. కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్మన్ సాదాకుల కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిరు(చిరంజీవి), కోవూరి శంకర్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మాజీ కౌన్సిలర్ అరుణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజుగౌడ్, మాజీకౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ గుండ్ల రవి, సదాశివపేటపట్టణ, మండలనాయకులు సిద్ధన్న, రాములుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మోట్లకుంట రవి, రాఘవేందర్, శ్రీకాంత్ గౌడ్, బిట్ల ప్రేమ్‌కుమార్, తుకారం, ఎండి లతీఫ్, భక్తులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సిపిఐ నాయకురాలు బుజ్జమ్మ

సదాశివపేట, జూలై 19, ప్రభాతవార్త:
సదాశివపేట పట్టణంలోని ఆరోవార్డు పరిధిలో సిద్ధపూర్ కాలనీలో గత ఏడుసంవత్సరాల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో పూరిగుడిసెలు వేయడం జరిగింది. వాటికి పట్టాలు ఇవ్వాలని సోమవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు బుజ్జమ్మ పిలుపునిచ్చారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకదఫాలుగా అర్జీలు పెట్టుకొన్నప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజాప్రభుత్వం ఏర్పడింది. కాబట్టి వేసుకున్న పూరిగుడిసెలకు పట్టాలు మంజూరుచేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబడును. ఈధర్నాకు పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పూరిగుడిసెవాసులు, అందరూ భారీగా విచ్చేసి ధర్నాను జయప్రదంచేయాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మునిపల్లి గంగమ్మ, గొల్ల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు ఘనసన్మానం

అన్నదాతలను సన్మానిస్తున్న గ్రామస్థులు

మనూర్, జూలై 19, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన మనూర్‌లో కొలువుండి భక్తులతో నిత్య పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానానికి సహకరించిన గ్రామానికి చెందిన మానమోల స్నేహ నారాయణ(ఉపాధ్యాయులు) దంపతులను ఆలయకమిటీ బాధ్యులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ప్రతి శనివారం ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో ఏర్పాటుచేస్తున్నట్లు ఆలయకమిటీ బాధ్యులు పేర్కొన్నారు.

నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

-ఎపిడి రంగాచారి



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

పెద్దశంకరంపేట, జూలై 19, ప్రభాతవార్త:
ఉపాధిహామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని ఎపిడి రంగాచారి అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలో 15వవిడత సామాజికతనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిడి మాట్లాడుతూ, ఆయాగ్రామపంచాయతీల పరిధిలో 202425కిగాను రూ.5కోట్ల53లక్షల11వేలతో ఉపాధిపనులు చేపట్టామని. దీంతోపాటు పిఆర్ పరిధిలో రూ.37లక్షల50వేలు, ఫారెస్ట్రీ నర్సరీలో రూ.21లక్షలతో చెట్లపెంపకం చేపట్టామన్నారు. ఈమొత్తంపనుల్లో రూ.1,23,175 రికవరీకి ఆదేశించామని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా 33000 రూపాయలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, హెస్ఆర్.రాజు, అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి అంజాగౌడ్, ఇంఛార్జి ఎంపిడిఓ షాకీర్‌అలీ, ఎపిఓ సంతోష్‌కుమార్, ఈసి నవాజుద్దీన్, టిఎలు, ఎఫ్ఎలు, గ్రామకార్యదర్శులు తదితరులు పాలొన్నారు.

మెదక్ పట్టణానికి రింగ్ రోడ్డు మంజూరు...

-దుండిగల్ నుండి మెదక్ వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు...
-నరేంద్ర మోడీ, రఘునందన్‌రావులకు పాలాభిషేకం..

నరేంద్రమోడీ, రఘునందన్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

మెదక్, జూలై 19, ప్రభాతవార్త:
మెదక్ పట్టణానికి రింగ్ రోడ్, దుండిగల్ రింగ్ రోడ్డు నుండి మెదక్ పట్టణం వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేసినందున, భారతీయ జనతా పార్టీ మెదక్‌జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, మెదక్ ఎంపి రఘునందన్‌రావులకు పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశంగౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అభివృద్ధి చెందుతుంది అంటే కేవలం భారతీయ జనతా పార్టీతోనే అని గుర్తు చేశారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి ఏ పార్టీ కూడా చేయలేదన్నారు. దుండిగల్ రింగ్ రోడ్ నుంచి మెదక్ పట్టణం వరకు నాలుగు లైన్ల రోడ్డును, మెదక్ పట్టణానికి రింగ్ రోడ్ మంజూరు చేయించిన మెదక్ ఎంపి రఘునందన్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను, పూర్తిగా కేంద్రబడ్జెట్‌తోనే చేపడతారని తెలిపారు. రోడ్లు అభివృద్ధి చెందడం ద్వారా మెదక్ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని, ప్రజలకు, కార్మికులకు, చిన్నచిన్న వ్యాపారస్థులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలో ఉన్నటువంటి రోడ్డువల్ల చాలాప్రమాదాలు జరిగాయని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని నాలుగు లైన్ల రోడ్డును నిర్మిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ఎం ఎన్.రెడ్డి, మండలాధ్యక్షురాలు బెండ వీణ, బిజెపి నాయకులు శివ, లోకేష్, రంజిత్‌రెడ్డి, ఏసురెడ్డి, రాము, విఠలేష్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

వాటర్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, జూలై 19, ప్రభాతవార్త:
భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో కొనసాగుతున్న వాటర్ డ్రైన్ పనులను శనివారం కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో వర్షపునీరు నిల్వ ఉండకుండా శాశ్వతపరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిపనులు చేపడుతున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ దేవేందర్, ఎఈ ఫైజన్, ఎల్ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, సామ్యూల్, బిఆర్ఎస్ నాయకులు జగన్నాథ్‌రెడ్డి, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు చంద్రశేఖర్‌రెడ్డి శ్రీకారం

ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి శ్రీకారంచుడుతున్న పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి

సిర్గాపూర్, జూలై 19, ప్రభాతవార్త:
మండలపరిధిలోని పోట్టిపల్లిగ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. ఇళ్లు మంజూరు అయినవారు త్వరితగతిన తమ ఇళ్లను నిర్మించుకోవాలని పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎఈ అంకుష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు బాబుపాటిల్, ఉమేష్‌పాటిల్, దేవిదాస్, పండరి, మారుతి, జైరాజ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సాయిలు, సుమంత్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలి

మాట్లాడుతున్న నాయకుల దృశ్యం

బెజ్జంకి, జూలై 19, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని శివాజీ విగ్రహానికి సమీపంలోగల ఓకాలనీలో మట్టితో మురుగు కాల్వను పూడ్చినా, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఎఐవిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దొంతరవేని మహేష్ అన్నారు. శనివారం పూడ్చివేసిన డ్రైనేజీ కాల్వను సంఘంనాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండల అధికారులు మురుగు కాల్వలను పూడ్చినా పట్టించుకోకపోగా తూతూమంత్రంగా పని చేస్తున్నారని విమర్శించారు. వర్షాకాలం నీరు నిల్వకుండా ఉండాలంటే అధికారులు పూడ్చిన మురుగు కాల్వను తీయించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అఖిలభారత జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చెస్‌పోటీలు

-పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

విద్యార్థులతో చెస్ ఆడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్ టౌన్, జూలై 19, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అఖిలభారత జర్నలిస్ట్ ఫెడరేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన పాఠశాలస్థాయి చెస్ పోటీలను శనివారం ఉమ్మడిమెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మున్సిపల్ మాజీచైర్మన్ రాజమౌళి, మాజీజెడ్‌పిటిసి పంగ మల్లేశంతోకలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మేధస్సును పెంపొందించే ఆటపాటలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే చెస్‌పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మణికంఠ, అకాడమిక్ ఇంచార్జ్ విజయ్‌హరీష్, అఖిలభారత జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజలింగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యాయత్నంపై మంత్రి స్పందించరా...!?

-ఎబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య

ఫోటోరైటప్05.రాస్తారోకో నిర్వహిస్తున్న ఎబివిపి నాయకులు

హుస్నాబాద్ టౌన్, జూలై 19, ప్రభాతవార్త:
హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు మనోజ్, ఆనంద్ అనే విద్యార్థులు ఆత్మహత్యాయత్నం చేసుకుని 24 గంటలు గడుస్తున్నా, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించరా? అని ఎబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య ప్రశ్నించారు. శనివారం ఈవిషయంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిద్దిపేట టూ హన్మకొండ జాతీయరహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిత్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలో తనశాఖ అయిన బిసిహాస్టల్‌లో చదువుకునే విద్యార్థులు ఇద్దరు ఆత్మహత్యాయత్నం చేసుకున్నా, స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో మంత్రి తనిఖీలుచేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఇబ్బందులులేకుండా చూసుకోవాలని చెప్తున్నారు తప్ప ఈవిషయాన్ని ఎందుకు బయటకుపొక్కకుండా దాస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈవిషయంలో విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పోలీసులు ఎంత అదుపు చేయాలని చూసినా, రోడ్డుపైనుండి వారు లేవకపోవడంతో వారిని అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాస్తారోకో చేసినవారిలో సంఘం నగర కార్యదర్శి చరణ్, నాయకులు రాజు, రాహుల్, అంజి, వేణుతోపాటు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వరుణుడు కరుణించాలని జలాభిషేకం

సిర్గాపూర్, జూలై 19, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన రైతులు, భక్తులు వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని వేడుకుంటూ మండలంలోని సిర్గాపూర్, నల్లవాగు, గోసాయిపల్లి, పోచాపూర్, బీబీపేట్, ఫతేపూర్, మార్డి, కిష్టాపూర్, ఖానాపూర్, ఖాజుపూర్, కడ్పల్ గ్రామాల్లో (11గ్రామాల్లో) ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి జలాభిషేకం చేశారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండేలా చూడాలని భక్తులు వేడుకుంటూ పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పాఠశాలకు మరమ్మతులు చేయించండి

-చార్మినార్ బీరు పరిశ్రమ యాజమాన్యానికి హెచ్ఎం లేఖ

శిథిలావస్థకు చేరిన శివంపేట పాఠశాల భవనం

చౌటకూరు, జూలై 19, ప్రభాతవార్త:
నిధులలేమితో పాఠశాల భవనానికి రంగులు వేయించుకోలేకపోతున్నామని, మరమ్మతు దశలో ఉన్న పాఠశాలభవనానికి మరమ్మతులు చేయించేందుకు ఆర్థికంగా ఆదుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి చార్మినార్ బీరు పరిశ్రమ (ఎబిఇఎన్‌బెవ్) యాజమాన్యానికి శనివారం లేఖ రాశారు. పరిశ్రమ యాజమాన్యానికి ప్రధానోపాధ్యాయులు అందచేసిన లేఖ ప్రకారం... నిధుల లేమితో పాఠశాల భవనానికి రంగులు వేసే స్థితి లేకుండా పోవడంతో పాఠశాల భవనం పాడుపడ్డ భవనాన్ని తలపిస్తోందన్నారు. పాఠశాల ప్రహరీ గోడ పూర్తిగా ధ్వంసం అయిందని, దీంతో పాఠశాలలోని సామగ్రిని ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాఠశాలను దత్తత తీసుకుని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో వినతిచేశారు. పాఠశాలను దత్తత తీసుకునే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి దత్తత తీసుకునేలా తనవంతు చొరవ తీసుకుంటానని పరిశ్రమ లీగల్‌సెల్ అడ్వైజర్ పాండురంగారావు హామీ ఇచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి పేర్కొన్నారు.

వరిపంటపై రైతులకు అవగాహన

-నాటు కొనలను త్రుంచి నాటు వేసుకోవటంతో ఎన్నో లాభాలు
-ఎఈ స్వప్నజాదేవ్

రైతులకు వరినాటు వేసుకొనేవిధానం వివరిస్తున్న ఎఓ స్వప్నజాదేవ్

కౌడిపల్లి, జూలై 19, ప్రభాతవార్త:
వరినాటు వేసుకోనేముందు వరిమొక్క కొనలను త్రుంచి నాటు వేసుకోవడంలో ఎన్నోలాభాలు కలవని మండలవ్యవసాయాధికారి స్వప్నజాదేవ్ పేర్కొన్నారు. శనివారం మండలపరిధిలో దేవులపల్లితాండలోని రైతులు పొలాల వద్ద వరినాటు వేసేవిధానం ఎఓ స్వప్నజాదేవ్ క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు పలు సూచనలు ఇచ్చారు. నాటు త్రుంచడంవలన వరిపైరును ఆశించే కాండంతొలుచు పురుగును నివారించవచ్చని, అలాగే కాండంతొలుచు పురుగు గ్రుడ్లు వరిమొక్క ఆకుకొనలో ఉంటాయి కాబట్టి కొనలను తృంచడం వలన పురుగు ఉధృతిని తగ్గించవచ్చని ఆమె తెలిపారు. నాటువేసిన వారంరోజుల్లో 3జి/4జి గుళికలు ఒక ఎకరానికి 800గ్రాములు వేసుకోంటే కాండంతొలుచు పురుగును నియంత్రించవచ్చని మండల వ్యవసాయాధికారి దేవులపల్లితాండ రైతులకు చెప్పారు. ఈకార్యక్రమంలో ఈమెతోపాటు ఎఈఓ, రైతులు పాల్గొన్నారు.

సీమాంజనేయస్వామి ఆలయంలో హరిభక్త పారాయణం



హరిభక్త పారాయణం చేస్తున్న కరణ్‌గజేంద్రమహారాజ్

సిర్గాపూర్, జూలై 19, ప్రభాతవార్త:
మండలపరిధిలోని ఉజలంపాడ్, చాప్టకె గ్రామశివారులో స్వయంభువుగా వెలిసిన శ్రీసీమాంజనేయస్వామి ఆలయంలో ధార్మిక, ఆధ్యాత్మిక సేవాసదన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం హరిభక్తపారాయణ కార్యక్రమాన్ని కరణ్‌గజేంద్రభారతిమహారాజ్ నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం, అభిషేకం పూజాకార్యక్రమాలు సీతారాంతండా, చాప్టకె గ్రామస్థులు నిర్వహించారు. ఈసందర్భంగా కరణ్‌గజేంద్రభారతిమహారాజ్ మాట్లాడుతూ ప్రతివ్యక్తి నిత్యం కొంతసమాయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలన్నారు. భగవన్నామస్మరణతో మనిషికి ప్రశాంతత లభిస్తుందని గుర్తు చేశారు. పూజా కార్యక్రమాల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో రాగి, మర్రి, వేప, మేడి, ఉసిరి(పంచవృక్షాలు) నాటారు. ఆలయ ఆవరణలో గిరిజన మహిళలు బంజారాసంప్రదాయంతో వరుణుడుకరుణించాలని ఆటపాటలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సమాజహితం కోసమే పోలీసు వ్యవస్థ...

-నోబ్యాగ్‌డే సందర్భంగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్

పోలీస్ విభాగాల గురించి వివరిస్తున్న దృశ్యం

పాపన్నపేట, జూలై 19, ప్రభాతవార్త:
పోలీసు వ్యవస్థ అనేది సమాజంహితం కోసం పనిచేస్తుందని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం నోబ్యాగ్‌డేని పురస్కరించుకొని పాపన్నపేట ఉన్నతపాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్‌స్టేషన్ సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఎస్ఐతో పాటు పోలీస్‌సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన అన్నివిభాగాల గురించి, వారివిధుల గురించి వివరించారు. ఫిర్యాదుదారులువస్తే ఎలా వ్యవహరిస్తారు, ఎస్సైవిధులు ఎన్నిరకాలుగా ఉంటాయి, పోలీస్‌వ్యవస్థ సమాజం కోసం ఎలా పనిచేస్తుంది తదితర విషయాల గురించే కాకుండా సైబర్ నేరాల నుండి ఎలా రక్షి ంచుకోవాలి, రోడ్డుప్రమాదాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి తదితర విషయాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేరీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశం ఉపాధ్యాయులు, అంజాగౌడ్, ప్రవీణ్, భట్టు నాగరాజు, నింగప్ప, మోహన్‌రావు, రమేష్, శ్రీహరి, శ్రవణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన అభ్యర్థులకు ధృవపత్రాలు

అభ్యర్థులకు ధృవపత్రాలు అందచేస్తున్న ఎంపి, సెట్విన్ చైర్మన్‌లు

జహీరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:
సెట్విన్ శిక్షణకేంద్రంలో శిక్షణను పూర్తిచేసుకున్న అభ్యర్థులకు శనివారం ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్, సెట్విన్‌చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి ధృవపత్రాలు అందచేశారు. ఈసందర్భంగా ఎంపి, సెట్విన్‌చైర్మన్‌లు మాట్లాడుతూ శిక్షణపొందిన అభ్యర్థులు ఆయా కంపెనీలలో స్వంతంగా స్వయం ఉపాధి అవకాశాలు అందుకుంటారన్నారు. శిక్షణపొందిన అభ్యర్థులు ఉజ్వల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25శాతం ఫీజు చెల్లిస్తామని చెప్పడం ఆనందంగా ఉందని అభినందించారు. కార్యక్రమంలో సెట్విన్ ఎండి వేణుగోపాల్‌రావు, ఆర్‌డిఓ రాంరెడ్డి, మాజీ టిజి ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు భీమయ్య, పి.రాములు, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండారెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపిడివోగా వెంకట లక్ష్మమ్మ

శివంపేట, జూలై 19, ప్రభాతవార్త:
శివంపేట నూతన ఎంపిడివో సిద్దిపేటజిల్లా దౌల్తాబాద్ మండల ఎంపిడివోగా విధులు నిర్వహించి బదిలీపై శివంపేట ఎంపిడివోగా వెంకట లక్ష్మమ్మ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.